
# ॥ శ్రీమద్భగవద్గీత శుద్ధ ఉచ్చారణ మార్గదర్శిక- స్థాయి 2 ॥

## వర్ణముల స్థానములు మరియు వాటి ఉచ్చారణ -

- సంస్కృత భాషలో వర్ణముల యొక్క ఉచ్చారణ స్థానములు చాలా చక్కగా నిర్ణయించబడ్డాయి. ఏ వర్ణము ఉచ్చరించవలెనన్నా ముఖంలోని దవడలు, కంఠము, నాలుక, దంతములు మొదలగు విశిష్ట స్థానములను ఉపయోగించుతాము. ముఖములోని ఏ స్థానము ఉపయోగించి ఆయా వర్ణముల ఉచ్చారణ చేస్తామో, ఆ స్థానము యొక్క పేరుతోనే ఆ వర్ణము కూడా గుర్తించబడుతుంది. కంఠము తో ఉచ్చరించే 'క' వర్గము లోని అక్షరాలు అన్నీ 'కణ్ఠ్యములు' అని చెప్పబడతాయి. ఈ వర్ణములు మరియు వాటి ఉత్పత్తి స్థానములు కింది చిత్రములో ఇవ్వబడినవి.
- 'స', 'శ', మరియు 'ష' అనే వర్ణములు క్రమానుసారము 'దన్త్యము', 'తాలవ్యము' మరియు 'మూర్ధన్యము' గా చెప్పబడతాయి. ఎలాగైతే వాటి మిగిలిన వర్గములోని వర్ణములు ఉచ్చరిస్తున్నామో, వీటి ఉచ్చారణ కూడా అదే విధముగా ఉండాలి.
  **#గమనిక - వర్ణము యొక్క స్థానము ఏదైతే, అదే స్థానమును ఉపయోగించి ఉచ్చరించుట సముచితం.**
- **అకుహవిసర్జనీయానాం కణ్ఠః**
  **కణ్ఠ** – అ, ఆ, క్ వర్గ, హ విసర్గ(:)
- **ఇచుయశానాం తాలు**
  **తాలు** – ఇ, ఈ, చ్ వర్గ, య, శ
- **ఋటురషాణాం మూర్ధా**
  **మూర్ధా** – ఋ,ౠ, ట్ వర్గ, ర్, ష్
- **ఌతులసానాం దన్తాః**
  **దన్త** – ఌ, త్ వర్గ, ల్, స్
- **ఉపూపధ్మానీయానామోష్ఠౌ**
  **ఓష్ఠ** – ఉ, ఊ, ప్ వర్గ, ఉపధ్మానీయ ప*, ఫ*
- **ఏదైతోః కణ్ఠతాలు**
  **కణ్ఠ - తాలు** – ఏ , ఐ
- **ఓదౌతోః కణ్ఠోష్ఠమ్**
  **కణ్ఠ - ఓష్ఠ** – ఓ, ఔ
- **ఞమఙణనానాం నాసికా చ**
  **ముఖ-నాసికా** – ఙ్, ఞ్, ణ్, న్, మ్
- **వకారస్య దన్తోష్ఠమ్**
  **దన్త-ఓష్ఠ** – వ్
- **జిహ్వామూలీయస్య జిహ్వామూలమ్**
  **జిహ్వామూల** – జిహ్వామూలీయ క*, ఖ*
- **నాసికాఽనుస్వారస్య**
  **నాసికా** – అనుస్వార (ం)





గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించదలిస్తే పూర్వానుమతి తప్పనిసరి.
అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి

## అవగ్రహము ఽ -

- అవగ్రహము 'ఽ' అనేది కేవలం "లోపించిన అకారమును" సూచించే ఒక చిహ్నము మాత్రమే. దీనికి ప్రత్యేకంగా ఎటువంటి ఉచ్చారణ లేదు/ఉండదు. అవగ్రహము ఎప్పుడూ కూడా "**ఏ, ఓ**" అనే స్వరముల తరువాత మాత్రమే వస్తుంది.

## శ్రీమద్భగవద్గీత లో గల ప్రత్యేక ఛందస్సు –

- సంస్కృతంలో అనేక రకములైన ఛందస్సులు కలవు. కాని, శ్రీమద్భగవద్గీత లో 1) అనుష్టుప్ 2) త్రిష్టుప్ అనే రెండు ఛందస్సులు మాత్రమే ఉపయోగించబడినవి. అనుష్టుప్ ఛందస్సు లో చరణమునకు 8 అక్షరాల చొప్పున మొత్తం 32 అక్షరాలు ఉంటాయి. త్రిష్టుప్ ఛందస్సు లో చరణమునకు 11 అక్షరముల చొప్పున మొత్తం 44 అక్షరములు ఉంటాయి. ఇలా 8 మరియు 11 అక్షరముల తరువాత ప్రతీ చరణానికి సహజంగా వచ్చే విరామాన్ని ఛంద శాస్త్రములో 'యతి' అంటారు.

  **#గమనిక- మొత్తం భగవద్గీతలో 5 చోట్ల మాత్రమే (11/1, 2/6, 2/29, 8/10, 15/3) ఉండవలసిన అక్షరాల కంటే ఒకటి ఎక్కువ లేదా తక్కువ అక్షరాలు ఉండడాన్ని గమనిస్తాం. వీటిని ఛందస్సు నియమాలకు మినహాయింపుగా భావించవలెను.**

## పొల్లు తో మొదలయ్యే పదాల యొక్క ఉచ్చారణ నియమము

- [హల్లు యొక్క మూల శబ్దాన్ని పొల్లు అంటారు. ఉదాహరణ : - 'క' యొక్క మూల శబ్దం 'క్'] ఏదైనా పదము పొల్లు అక్షరంతో (స్వరము లేకుండా) ఆరంభమైనట్లయితే, దానికి ముందు ఎటువంటి స్వర ఉచ్చారణ చేయకూడదని గుర్తు పెట్టుకోవాలి. ఉదా: 'స్థానము' కి బదులు 'ఇస్థానము' అనడం సముచితం కాదు.

## ఆఘాత నియమాలు సవివరముగా -

- 'ద్' మరియు 'య' కలసి 'ద్య' అవుతుంది. అలాగే 'ద్', 'ధ్' మరియు 'య' యొక్క కలయిక 'ద్ధ్య' అవుతుంది. క్రమానుసారము మొదటి దానిలో ('ద్య') కేవలం 2 వ్యంజనములు ఉన్నాయి, కాని రెండవ దానిలో 3 వ్యంజనములు/వర్ణములు ఉన్నాయి. ఈ రెండు సందర్భాలలో ఉచ్చారణ ఆఘాత నియమముల ప్రకారమే చేయాలి.

- ఆఘాత నియమ ప్రకారము మనము సంయుక్త వర్ణము యొక్క మొదటి వర్ణమును రెట్టింపు (ద్విత్వము) చేసి పలుకుతాము. ఈ ప్రక్రియలో రెట్టింపు (ద్విత్వము) చేయడంతో పాటు ఆ వర్ణము, ఏవిధంగా పరివర్తన చెందుతుందో చూద్దాం. వర్ణము యొక్క 'రెండవ' వర్ణము అయినట్లయితే, రెట్టింపు (ద్విత్వము) చేసిన వర్ణములోని మొదటి వర్ణము ఆ వర్గం యొక్క మొదటి వర్ణముగా పరివర్తన చెందుతుంది. ఒకవేళ అది 'నాల్గవ' వర్ణము అయినట్లయితే, మూడవ వర్ణముగా పరివర్తన చెందుతుంది. ఒకవేళ ఆ సంయుక్త వర్ణము యొక్క మొదటి వర్ణము, ఆ వర్గం యొక్క 'మొదటి' లేదా 'మూడవ' వర్ణము అయినట్లయితే, అది యధావిధిగా ఉంటుంది. అక్కడ అదే వర్ణమును రెట్టింపు (ద్విత్వము) చేస్తాము. ఉదాహరణ:-

  - అక్షర = అ క్ షర -> అ క్ క్ షర = అక్ క్షర
  - వ్యాఖ్యా = వ్యా ఖ్ యా -> వ్యా ఖ్ ఖ్ యా -> వ్యా క్ ఖ్ యా = వ్యా క్ ఖ్యా
  - విద్ధి = వి ద్ ధి -> వి ద్ ద్ ధి = విద్ ద్ధి
  - యుధ్యతి = యు ధ్ యతి -> యు ధ్ ధ్ యతి -> యు ద్ ధ్ యతి = యుద్ ధ్యతి


గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించగోరితే పూర్వానుమతి తప్పనిసరి.
అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి

- కొన్ని స్థానములలో అచ్చు తరువాత సంయుక్త వర్ణము వచ్చినా కూడా విశేష నియమముల ప్రకారము ఆఘాతము ఇవ్వబడలేదు. ఉదాహరణములు: 1. ఎక్కడైతే ఒకే వర్ణము రెండుసార్లు వచ్చినదో(ప్ప, క్క, త్త మొ.,), 2. ఎక్కడైతే మూడు వ్యంజనములు/ హల్లులు కలిసిన సంయుక్తాక్షరము ఉన్నదో(ర్త్మా,త్ర్య,త్ర్యా మొ.,) 3. ఎక్కడైతే సంయుక్తాక్షరము లోని మొదటి వర్ణము' ర్' అయినదో(రఫార్ - ర్మ, ర్త, ర్య మొ.,), 4. ఎక్కడైతే సంయుక్తాక్షరము లోని మొదటి అక్షరము 'హ్' అయినదో(హ కారము - హ్మ, హ్య, హ్ర మొ.,) , అక్కడ సంయుక్తాక్షరపు ముందు వర్ణము మీద ఆఘాత చిహ్నము ఇవ్వబడలేదు. ఎక్కడైతే ఆఘాతపు గుర్తు రాలేదో, అక్కడ ఆఘాతము లేకుండానే అభ్యాసము చేయవలెను.

  **#గమనిక- సంయుక్త వర్ణము లోని మొదటి వర్ణము, దాని వర్ణము లోని మొదటి నాలుగు వర్ణములు కాకుండా ఉన్నట్లయితే, ఆ సంయుక్త వర్ణము యొక్క మొదటి వర్ణాన్నే రెట్టింపు (ద్విత్వము) చేసి పలుకుతాము.**

## సంధి నియమము -

రెండు వర్ణములు ఏకకాలంలో వచ్చినట్లయితే సంధి జరుగుతుంది. ఒకవేళ ఏకకాలంలో వచ్చిన వర్ణము, స్వరము అయినట్లయితే ఆ సంధి స్వర సంధి, ఏదైనా ఒక వ్యంజనము వచ్చినట్లయితే వ్యంజన సంధి, అనుస్వారము యొక్క స్థానము లో పరివర్తన వచ్చినట్లయితే అనుస్వార సంధి మరియు విసర్గ యొక్క స్థానము లో పరివర్తన వచ్చినట్లయితే విసర్గ సంధి అంటాము. సంధి జరిగినప్పుడు ఏకకాలంలో వచ్చిన వర్ణములలో, ఒకవర్ణములోగాని లేక చాలాసార్లు ఉభయ వర్ణములలో గాని పరివర్తన వస్తుంది. ఆ పరివర్తన ఏమిటో, ఎలా జరుగుతుందో మనము ఈ నియమాల ద్వారా తెలుసుకుంటాము.

## విసర్గ సంధి -

విసర్గ సంధి, విసర్గకు ముందు మరియు తర్వాత వచ్చే వర్ణముల మీద ఆధారపడి ఉంటుంది. అందువలన, విసర్గ యొక్క విషయంలో ఎన్ని మార్పులు వచ్చినా, వాటిలో పూర్వ మరియు ఉత్తర వర్ణముల యొక్క విశేషమైన పాత్ర ఉంటుంది.

1. ఒకవేళ విసర్గ యొక్క పూర్వ వర్ణము **'అ'** మరియు ఉత్తర వర్ణము **'అ'** లేదా ఏదైనా **మృదు వర్ణము** (గ, ఘ, జ, ఝ, డ, ఢ, ద, ధ, బ, భ, య, ర, ల, వ, హ, అన్ని అనునాసికములు) అయినట్లయితే, విసర్గ మరియు దాని పూర్వ వర్ణము లో పరివర్తన వచ్చి 'ఓ' గా మారుతుంది.
   **#గమనిక- విసర్గ యొక్క పూర్వ వర్ణము 'అ' మరియు ఉత్తర వర్ణము కూడా 'అ' అయినట్లయితే, విసర్గ మరియు దాని పూర్వ 'అకారము' 'ఓకారము' గా మారడమే కాకుండా, దాని ఉత్తర అకారము 'అవగ్రహము' (ఽ) గా పరివర్తన చెందుతుంది. అనగా ఉత్తర వర్ణమయిన 'అ' లోపించి, దాని స్థానములో అవగ్రహము వస్తుంది.**

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| అ | : | అ/మృదు వ్యంజనము | ఓఽ/ఓ | **దర్పః+అభిమానశ్చ= దర్పోఽభిమానశ్చ** (16/4)<br>**చేతుర్దురాచారః+భజతే=చేతుర్దురాచారో భజతే** (9/30) |


గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించగోరితే పూర్వానుమతి తప్పనిసరి.
అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి

2. ఒకవేళ విసర్గకు పూర్వము **'అ'** స్వరము ఉండి మరియు విసర్గ తరువాత **అకార రహిత** ఏ స్వరము ఉన్ననూ **విసర్గ లోపము జరుగును.**

\# **గమనిక-** ఈ నియమము 'అవ్యయము' నకు వర్తించదు. దీనికొరకు 5వ నియమము చూడగలరు.

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| అ | : | అకార భిన్నమైన స్వరము | లోపము | **మనః+ఆధత్స్వ = మన ఆధత్స్వ (12/8)** |

3. ఒకవేళ విసర్గకు పూర్వము ' ఆ ' స్వరము ఉండి మరియు విసర్గ తరువాత ఏదైనా స్వరము లేదా మృదు వ్యంజనము ఉంటే కూడా విసర్గ లోపము జరుగును. (కొన్ని సంప్రదాయముల ప్రకారము ఈ నియమము వలన లోపించిన విసర్గ ఒకవేళ 'యతి' స్థానంలో ఉంటే, అచ్చట విసర్గ ఉచ్చారణే చేయబడుతుంది)

\# **గమనిక-పైన తెలిపిన రెండు నియమాలకారణంగా లోపించిన విసర్గ స్థానములో వచ్చిన స్వరముల మధ్య ఎటువంటి స్వర సంధి అవదు.**

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| ఆ | : | ఏదైనా స్వరము/మృదు వ్యంజనము | లోపము | **మాయయాపహృతజ్ఞానాః+ఆసురమ్ = మాయయాపహృతజ్ఞానా ఆసురమ్** (7/15) |

4. ఒకవేళ విసర్గకు పూర్వము **'అ'** లేక **'ఆ'** రహిత స్వరములు ఉండి మరియు విసర్గ తరువాత **ఏదైనా స్వరము** వస్తే లేదా ఏదైనా **మృదు వ్యంజనము** వస్తే విసర్గ 'ర్' కింద/లాగా పరివర్తన చెందుతుంది. ఈ విధంగా వచ్చిన విసర్గ దాని ఉత్తర స్వరములో కలిసిపోతుంది మరియు ఒకవేళ వ్యంజనము అయితే తెలుగులో ఆ వ్యంజనము ముందు వస్తుంది. సంస్కృతములో అయితే వ్యంజనము పైన అర్ధ 'ర' మాత్ర (రేఫం) తో చూపించ బడుతుంది.

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| 'అ'/'ఆ' రహిత స్వరము | : | ఏదైనా స్వరము/మృదు వ్యంజనము | ర్ | **దుః+నిరీక్ష్యమ్ = దుర్నిరీక్ష్యమ్** (11/17)<br>दुः+निरीक्षयम् = दुर्निरीक्षयम् |

5. అవ్యయములోఉన్నవిసర్గకు పూర్వము **ఏదైనా స్వరము** ఉండి మరియు ఒకవేళ దానితరువాత **ఏదైనా స్వరము** లేక **'రేఫ'** అనగా అర్ధ **'ర'** లేని మృదు వ్యంజనము ఉంటే , విసర్గ ఉచ్చారణ 'ర్' గానే ఉంటుంది.

| పూర్వ వర్ణము | అవ్యయము లో ఉన్న విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| ఏదైనా స్వరము | : | ఏదైనా స్వరము/మృదు వ్యంజనము | ర్ | **పునః+జన్మ = పునర్జన్మ** (8/16) |



*గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించదలచుకుంటే పూర్వానుమతి తప్పనిసరి.*
*అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి*

6. విసర్గకు పూర్వము **ఏదైనా స్వరము** మరియు విసర్గ తరువాత **'చ'** లేదా **'ఛ'** వర్ణము వస్తే, విసర్గ **'శ'** కింద,. **'ట'** లేదా **'ఠ'** వర్ణము వస్తే **'ష'** కింద, మరియు **'త'** లేదా **'థ'** వర్ణము వస్తే **'స'** కింద పరివర్తనము చెందుతుంది.

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| ఏదైనా స్వరము | : | చ / ఛ | శ | **యోగినః+చైనమ్ = యోగినశ్చైనమ్** (15/11) |
| | | ట / ఠ | ష | **ధనుః+టంకార్ = ధనుష్టంకార్** |
| | | త / థ | స | **హన్యుః+తన్మే = హన్యుస్తన్మే** (1/46) |

7. ఒకవేళ విసర్గ తర్వాత **'క'** లేదా **'ఖ'** వర్ణములు వస్తే, ఆ విసర్గ యొక్క ఉచ్చారణ **'ఖ్'** లాగా ఉంటుంది.

\# **గమనిక-** ఉచ్చారణ కేవలం 'ఖ్' వలె పలుకవలెను, కాని పూర్తిగా 'ఖ' లా కాదని గుర్తు పెట్టుకోవాలి.

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| ఏదైనా స్వరము | : | క / ఖ | ఖ యొక్క ధ్వని | **మైత్రః+కరుణ = మైత్రః(ఖ్) కరుణ** (12/13) |

8. ఒకవేళ విసర్గ తర్వాత **'ప'** లేదా **'ఫ'** వర్ణములు వస్తే, ఆ విసర్గ యొక్క ఉచ్చారణ **'ఫ్'** లాగా ఉంటుంది.

\# **గమనిక-** ఉచ్చారణ కేవలం 'ఫ్' వలె పలుకవలెను, కాని పూర్తిగా 'ఫ' లా కాదని గుర్తు పెట్టుకోవాలి.

| పూర్వ వర్ణము | విసర్గ | ఉత్తర వర్ణము | విసర్గ యొక్క పరివర్తిత రూపము | ఉదాహరణ |
|---|---|---|---|---|
| ఏదైనా స్వరము | : | ప / ఫ | ఫ యొక్క ధ్వని | **తతః+పదం = తతః(ఫ్) పదం** (15/4) |

|| ఇతి ||


*గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించగోరితే పూర్వానుమతి తప్పనిసరి.*
*అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి*